

## కుంభం

ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

**ఆదాయం: 14 వ్యయం: 14**

**రాజపూజ్యం: 6 అవమానం: 1**

**చైత్రం:** ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఎదురైనప్పటికీ సకాలంలో పూర్తవుతాయి. ఏకాగ్రత, సాహసం అవసరం. నలుగురిలో గుర్తింపు పొందుతారు. ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ ఖర్చులు పెరుగుతాయి.

**వైశాఖం:** ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. రోజువారీ వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. అనవసరమైన వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

**జ్యేష్ఠం:** ఈ నెల గ్రహస్థితి అనుకూలంగా ఉంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆదాయం పెరుగుతుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. వ్యాపార ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలను జాగ్రత్తగా నిర్వర్తించాలి.

**ఆషాఢం:** రాబడి పెరుగుతుంది. అవసరాలు తీరుతాయి. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఉద్యోగులకు అనుకూల వాతావరణం ఉంటుంది. అధికారుల అంచనాలకు తగ్గట్టుగా వ్యవహరిస్తారు.

**శ్రావణం:** కోర్టు పనులలో అనుకూల ఫలితాలు ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం పెరగడంతో మనశ్శాంతి ఉండదు. ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉంటుంది. కళాకారులకు ఈ నెల అనుకూలిస్తుంది. కొత్త అవకాశాలు వస్తాయి. ఆదాయం పెరుగుతుంది.

**భాద్రపదం:** వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో పనులు నెరవేరుతాయి. అయితే కొత్త పరిచయస్థులతో జాగ్రత్త అవసరం. అనవసరమైన చర్చలకు దూరంగా ఉండండి. వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది.

**ఆశ్వీయుజం:** ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. ఖర్చులు పెరగవచ్చు. ఆదాయం స్థిరంగా ఉండటంతో సంతృప్తిగా ఉంటారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. కళాకారులకు మంచి అవకాశాలు వస్తాయి. ఆదాయం పెరుగుతుంది.

**కార్తీకం:** ఈ నెలలో గ్రహస్థితి మిశ్రమంగా ఉంది. భూములు, వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం. అనాలోచిత నిర్ణయాలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చుల నియంత్రణ అవసరం. బంధువులతో సత్సంబంధాలు ఉంటాయి. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మార్గశిరం:** దూర ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. చేయవలసిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూ లావాదేవీల్లో జాగ్రత్త అవసరం.

**పుష్యం:** ప్రారంభించిన పనులు పూర్తి చేయడానికి చిత్తశుద్ధి అవసరం. భార్యాపిల్లలతో చర్చించి నిర్ణయాలు తీసుకోండి. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం. ఒప్పందాల విషయంలో సంయమనంతో వ్యవహరించండి.

**మాఘం:** బంధువులతో అనుబంధం పెరుగుతుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. విద్యార్థులకు విదేశీయాన యోగం.

**ఫాల్గుణం:** ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. అనవసరమైన చర్చల మూలంగా మనశ్శాంతి కరువవుతుంది. వ్యాపారులు నూతన ఒప్పందాల విషయంలో జాగ్రత్త పాటించాలి. భూ లావాదేవీల్లో జాప్యం జరగవచ్చు.

**** ఈ రాశివారికి గురువు తృతీయం (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా చతుర్థంలో ఉంటాడు. జన్మరాశిలో శని, ద్వితీయంలో రాహువు, అష్టమంలో కేతువు సంచరిస్తారు. గురువు మినహా మిగిలిన గ్రహాలు కొంత ప్రతికూలంగా ఉన్నాయి. ఏల్నాటి శని ప్రభావం ఉన్నది. శివుడు, దుర్గాదేవి ఆరాధన శుభప్రదం.***



## మీనం

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

**ఆదాయం: 11 వ్యయం: 5**

**రాజపూజ్యం: 2 అవమానం: 4**

**చైత్రం:** ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. కుటుంబ సభ్యుల సలహాలు పాటించి, సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగులు పనిచేసే చోట అధికారులతో గౌరవభావంతో మెలుగుతారు.

**వైశాఖం:** అనవసరమైన చర్చలకు దూరంగా ఉండటం మంచిది. స్నేహితులు, బంధువులతో పనులు నెరవేరుతాయి. ఉద్యోగులు సమర్థంగా విధులు నిర్వర్తిస్తారు. సహోద్యోగులతో సంబంధాలు పెంపొందుతాయి. కళాకారులకు మంచి అవకాశాలు వస్తాయి.

**జ్యేష్ఠం:** ప్రారంభించిన పనులు మొదట్లో మందకొడిగా సాగినప్పటికీ, తర్వాత అనుకూలంగా పూర్తవుతాయి. బంధువులు, స్నేహితుల వలన కలిసివస్తుంది. కొన్ని విషయాలలో మనస్పర్థలు రావచ్చు.

**ఆషాఢం:** కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు కలిసి వస్తాయి. నలుగురిలో కీర్తి ప్రతిష్ఠలు, గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది. రావలసిన డబ్బు ఆలస్యంగా చేతికి అందుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం.

**శ్రావణం:** ఆదాయం పెరుగుతుంది. వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. అనవసర చర్చల వల్ల మనశ్శాంతి కొరవడుతుంది. ఖర్చులు పెరుగుతాయి. రాబడి పెంచుకునే మార్గాలను అన్వేషిస్తారు.

**భాద్రపదం:** ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంతోషంతో పనులు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేయడంపై మనసు నిలుపుతారు. ప్రయాణాల కారణంగా అలసట పెరగవచ్చు. వివాదాలకు దూరంగా ఉంటారు. బరువు, బాధ్యతలు పెరుగుతాయి.

**ఆశ్వీయుజం:** కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. సమయ పాలనతో సత్ఫలితాలను పొందుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం. రావలసిన డబ్బు చేతికి అందుతుంది.

**కార్తీకం:** స్నేహితులు, బంధువులతో పనులు నెరవేరుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఉత్సాహంతో ముందుకు వెళతారు.

**మార్గశిరం:** కుటుంబంలో అన్ని విషయాలను చర్చించి, నిర్ణయాలను తీసుకుంటారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. గతంతో పోలిస్తే ఖర్చులు తగ్గుతాయి. ఆర్థిక లావాదేవీలకు అనుకూలం.

**పుష్యం:** ప్రయాణాలు అనుకూలిస్తాయి. సంఘంలో సత్కీర్తి పొందుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. వివాదాలకు దూరంగా ఉంటారు. నలుగురికి సాయపడతారు.

**మాఘం:** ఈ నెలలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అవసరాలకు సరిపడా డబ్బు చేతిలో ఉంటుంది. విద్యార్థులకు అనుకూల సమయం. పట్టుదలతో ఫలితాలు సాధిస్తారు.

**ఫాల్గుణం:** శ్రమకు తగిన ఫలితం పొందుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ప్రయాణాల అలసట, అనారోగ్య సూచన. వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది.

**** ఈ రాశివారికి గురువు ద్వితీయం (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా తృతీయంలో ఉంటాడు. వ్యయంలో శని, జన్మరాశిలో రాహువు, సప్తమంలో కేతువు సంచరిస్తారు. ప్రధాన గ్రహాలు కొంత ప్రతికూలంగా ఉన్నాయి. ఏల్నాటి శని ప్రభావం ఉన్నది. శివుడు, దుర్గాదేవి, వినాయకుడి ఆరాధన శుభప్రదం.***